గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దేవసహాయం

- **అదనపు కలెక్టర్ దేవసహాయం**

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 6 : గ్రామస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎంకప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ దేవసహాయం సూచించారు. శుక్రవారం పోటీల సన్నద్ధతపై కలెక్టరేట్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఈనెల 7 నుంచి 21వ తేదీ వరకు పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. జిల్లాస్థాయిలో విజేతల కు ఈనెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్‌కి సంబంధించిన ఆ న్‌లైప్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో 36 క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని, డీవైఎస్‌వో సీతారాం తెలిపారు. సమావేశంలో డీఈవో రమేశ్‌కుమార్, పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ నరేశ్ కుమార్, క్రీడలనిర్వహణ కార్యదర్శి పాండు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యాదయ్యగౌడ్, అమరేందర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామరావు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని దేవుని తిర్మలాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపుకలెక్టర్ సీతారామరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన ధాన్యానికి చేసిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. తరుగు విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.

ఖనిజ లవణ మిశ్రమాన్ని అందించాలి

పశువైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు చేస్తున్న డాక్టర్లు

- **జిల్లా పశువైద్యాధికారి రమేశ్**

వెల్దండ, డిసెంబర్ 6 : ఖనిజ లవణ మిశ్రమాన్ని అందించి పశు సంపదను కాపాడుకుందామని జిల్లా పశువైద్యాధికారి రమేశ్ అన్నారు. శుక్రవారం వెల్దండ, రాచూర్ గ్రామాల్లో పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల రాజేంద్రనగర్, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ, విజయ డెయిరి ఆధ్వర్యంలో ఉ చిత పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. డాక్టర్ జీవీ రమేశ్ పాల్గొని శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. ఎదకురానీ పశువులకు, చుడి నిలవని పశువులు, గర్భకోశవ్యాధులున్న పశువులకు శస్త్ర చికిత్సలు చేయడం జరగుతుందన్నారు. పశువులకు ఖనిజలవణాల లోపం ఎక్కువగా ఉన్నందునా ప్రతిపశువుకు కనీసం 50గ్రాముల ఖనిజ లవణాన్ని మిశ్రమం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్, నాగరాజు, ప్రవీణ్, డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, పండిట్‌రెడ్డి, పద్మజ, రైతులు తదితరులు ఉన్నారు.

వెంకన్నస్వామికి వెండి ముడుపులు

వెండి సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

బిజినేపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని పాలెంలో అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో హైదరాబాద్‌లోని పటాన్‌చెరువుకు చెందిన యుగంధర్, సఖిత, నాగరాజు, సుగుణ కుటుంబ సభ్యులు శుక్రవారం స్వామివారికి కిలోన్నర వెండిఆభరణాలను ఆలయఅర్చకులు, సిబ్బందికి అందజేశారు. రూ. లక్షా 50 వేల విలువలగల వెండి బిందెలు, చెంబులు, ఇతర సామగ్రిని అందజేశారు. అనంతరం వీరిని ఆలయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు రామానుజాచార్యులు, జయంత్, చక్రపాణి, బాబయ్య, పురుషోత్తం రాధ, గోవిందు, హరి, శృతి పాల్గొన్నారు.

విద్యార్థులకు షీటీమ్ అవగాహన

అవగాహన కల్పిస్తున్న షీటీమ్ అధికారి విజయలక్ష్మి

బిజినేపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని మంగనూరు పాఠశాలలో శుక్రవారం షీటీమ్ అధికారిని విజయలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఎక్కువ మొత్తం ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్ అంటూ ఫోన్‌లో చాటింగ్ చేస్తూ కొత్త పరిచయాలతో మోసపోవద్దన్నారు. ఆన్‌లైన్ మోసాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళలు, వేధింపులకు గురైనప్పుడు షీటీమ్‌ను సంప్రదించాలన్నారు. విద్యార్థినులపై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీస్‌వ్యవస్థ చూస్తూ ఊరుకోదని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో షీటీమ్ బృందం వెంకటయ్య, రాధిక ఉన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

చారకొండ, డిసెంబర్ 6 : మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అదేవిధంగా జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్‌లకు ప్రతి నెలా రూ.5వేలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిరాజ్, రాములుయాదవ్, నిరంజన్, మహిపాల్, నజీర్, సంజీవ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాపాలనంటే అరెస్టులు చేయడమేనా ?

- **ముందస్తు అరెస్టుపై బీఆర్ఎస్ నాయకులు మండిపాటు**

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 6 : అరెస్టులతో ప్రజాపాలన కొనసాగించలేరని బీఆర్ఎస్ నాయకులు అర్థం రవి, బాబురావు, గంగాధర్, నరేందర్, ప్రమోద్, శివ, ముఖేష్, తిరుమల్‌యాదవ్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ నేత రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ పట్టణం ట్యాంక్‌బండ్‌పై నిరసనకు పిలుపు నివ్వడంతో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. శాంతియుతంగా తమ నిరసన తెలియజేసేందుకు పిలుపునిస్తే ముందస్తుగా అరెస్టుచేయడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో తమ పోరాటాన్ని ఆపలేరని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో అరెస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

వెల్దండలో బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్..

వెల్దండ, డిసెంబర్ 6 : మండల కేంద్రంలో పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టు నేపథ్యంలో పోలీసులు మండలానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు ఈదులపల్లి శ్రీనువాసులు, నాగయ్యను శుక్రవారం అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా..మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ అణచివేత ధోరణిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పోలీసుల ఆదుపులో వెల్దండ బీఆర్ఎస్ నాయకులు

317 బాధితులకు న్యాయం చేయాలి

వెల్దండ, డిసెంబర్ 6 : 317 జీవోద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయంచేయాలని జిల్లా టీయూటీఎఫ్ అధ్యక్షుడు శైలం, 317 బాధితుల సంఘం రాష్ట్రనాయకుడు కొండల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దాపూర్ జెడ్పీ ఉన్నత మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలను ధరించి ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేశారుఈ నెల 8న ఆదివారం హైదరాబాద్‌లో చేపట్టనున్న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉన్నారు.

25క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

పట్టుబడిన రేషన్ బియ్యం వాహనం

చారకొండ, డిసెంబర్ 6 : అక్రమంగా రేషన్‌బియ్యాన్ని వాహనంలో తరలిస్తుండగా పట్టుబడిన ఘటన మండలంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. ఎస్సై శంషొద్దీన్ కథనం ప్రకారం.. దేవరకొండ నుంచి కల్వకుర్తికి వాహనంలో 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన బియాన్ని ఆర్ఐ రామకృష్ణ పరిశీలించి, పంచనామా చేశారు. బియ్యం వాహనాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్ రమేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఘనంగా హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

హోంగార్డుల నుంచి మొక్కను స్వీకరిస్తున్న ఎస్పీ

వంగా నిర్వహించారు. శుక్రవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హాజరై మాట్లాడుతూ.. హోంగార్డులు వారి విధులను మంచిగా నిర్వహిస్తున్నారని, జిల్లాలో ఎక్కడా హోంగార్డులపైన ఫిర్యాదులు లేవని , మున్ముందు కూడా చక్కగా విధులు నిర్వహించి జిల్లాకుమంచి పేరు తేవాలని సూచించారు. అంతకుముందు ఎస్పీ కేక్‌కట్ చేసి హోంగార్డుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐజగన్, సీఐ కనకయ్య, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, కల్యాణ్, శివాజీ, హోంగార్డులు అధ్యక్షులు జమ్ములు, ఉపాధ్యక్షుడు రాజమల్లుతోపాటు దాదాపు 150 హోంగార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దిశానిర్దేశాలు చేసిన ఎస్పీ గైక్వాడ్

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ పరేడ్ గ్రౌండ్‌లో 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాలన్నీ అత్యంత వైభ

అడవుల రక్షణ అందరి బాధ్యత

సదస్సులో పాల్గొన్న ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్‌రావు

దోమలపెంట, డిసెంబర్ 6 : మండలంలోని వటవర్లపల్లిలో అడవులను రక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్‌రావు అన్నారు. శుక్రవారం వటవర్లపల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థుల అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవులను నరకకుండా, వేసవిలో నిప్పుపెట్టకుండా, రైతులు, పశువుల మేకల కాపరులు జాగ్రత్తపడాలని సూచించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ శంషుద్దీన్, రామాంజనేయులు, ధర్మానాయక్, బీట్ ఆఫీసర్స్ షఫీ, తేజశ్రీ పాల్గొన్నారు.

బల్మూరులో బీఆర్ఎస్ నాయకులు

నాణ్యమైన ఆహారం అందించాలి

బల్మూర, డిసెంబర్ 6 : ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్ నాయకులు నాగయ్య, విద్యార్థి సంఘం నాయకులు వంశీనాయక్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు వసతిగృహల బాట చేపట్టడం జరిగిందన్నారు. బల్మూరులోని కేజీబీవీ, బాలుర, బాలికల వసతిగృహాల్లో నాయకులు పర్యటించారు. అనంతరం భోజనం, టిఫిన్లను వారు పరిశీలించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేదన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అన్ని వసతులను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దేనన్నారు. కార్యక్రమంలో నాయకులు సుల్తాన్, తిరుపతయ్య, చందు, ముస్తాక్, రఫీ, నిరంజన్, ఎర్రన్న, కుమార్ తదితరులు ఉన్నారు.

సాధారణ ప్రసవం చేసిన 108 సిబ్బంది

ఆడశిశువుతో 108 సిబ్బంది

అమ్రాబాద్, డిసెంబర్ 6 : మండలంలోని మల్లాపూర్ చెంచుపెంటకు చెందిన ఆదివాసి మహిళ నిమ్మల బాయమ్మకు 108 సిబ్బంది సాధారణ ప్రసవం చేశారు. శుక్రవారం చెంచుపెంటకు చెందిన బయమ్మకు పురిటి నొప్పులు రావడంతో గ్రామస్థులు 108 సిబ్బందికి సమాచారం అందించగా, వెంటనే నల్లమల చెంచుపెంటకు చేరుకున్నారు. బయమ్మకు పురిటినొప్పులు అధికం కావడంతో అక్కడే సాధారణ ప్రసవం చేయగా ఆడశిశువుకు జన్మనిచ్చింది. సిబ్బంది తల్లీబిడ్డలను ఆరోగ్యపరీక్షల నిమిత్తం మన్ననూర్ పీహెచ్‌సికి తీసుకువెళ్ళి పరీక్షలు చేయించగా ఇద్దరూ ఆరోగ్యవంతంగా ఉన్నట్లు తెలిపారు.

డీఈవోను కలిసిన జిల్లా సమగ్ర శిక్ష నిర్వాహకులు

పుష్పగుచ్ఛంను అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 6 : డీఈవోగా బాధ్యతలు చేపట్టిన రమేశ్‌కుమార్‌ను సమగ్ర శిక్ష నిర్వాహకులు పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నెలరోజుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ నెరవేర్చకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సోమవారం నుంచి సమ్మెలోకి పోతున్నట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారికి నోటీసు అందజేశారు. శుక్రవారం సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్షుడు పెద్దకొత్తపల్లి మురళి, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్, నిరంజన్, కోశాధికారి సందీప్, ముఖ్యసలహాదారు కోడేరు నాగేంద్రయాదవ్, సంయుక్త కార్యదర్శి తిమోతి, ఉపాధ్యక్షుడు విష్ణుమూర్తియాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, ప్రచార కార్యదర్శి ప్రేమలత, సోమవారం నుంచి జిల్లా కేంద్రంలో సమగ్రశిక్షలో పనిచేస్తున్న ప్రతిఒక్కరూ సమ్మెలో పాల్గొంటామని పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నేతలు

నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

అమ్రాబాద్: పదర మండలకేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

ఉప్పునుంతలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

కల్వకుర్తిలో అంబేద్కర్‌కు నివాళుర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు



వెల్దండ మండలం చౌదర్‌పల్లిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ ఆదర్శనీయుడు

- వాడవాడలా బాబా సాహెబ్ వర్ధంతి
- నివాళులర్పించి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లాలో ఆయా మండల ద్రాల్లో , గ్రామాల్లో ప్రధాన చౌరస్తావద్ద అంబేద్కర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. కుల సంఘాల నాయకుల, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు. పెంట్లవెల్లిలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

పెంట్లవెల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

చారకొండలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ నాయకులు

లింగాలలో మాట్లాడుతున్న ఎస్సై నాగరాజు

నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

తిమ్మాజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లిలో...

బల్మూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

తాడూరు తాసీల్దార్ కార్యాలయంలో ...

సింగారంలో అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొన్న సీపీఎం నాయకులు